# ఆస్తిపన్ను వసూళ్లలో వేగం పెంచాలి

● వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, ఫిబ్రవరి 9 : మున్సిపాలిటీలో వందశాతం ఆస్తి పన్ను వసూళ్లు అయ్యేలా చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులను కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో అదనపు కలెక్టర సంచిత్ గంగ్వార్‌తో కలిసి కలెక్టర్ మున్సిపల్ అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణంలో ఇప్పటివరకు కేవలం 27 శాతం మాత్రమే పన్ను వసూళ్లు జరిగాయని, మార్చి గడువులోగా వందశాతం పన్ను వసూలు జరిగే బృందాలను ఏర్పాటు చేసుకొని వందశాతం వసూళ్లు చేయాలన్నారు. కమర్షియల్ ప్రాపర్టీలకు సంబంధించిన బిల్లులను వసూళ్లు చేయడానికి మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.అలాగే కమర్షియల్ ప్రాపర్టీలను గుర్తించి వాటిని పునఃపరిశీలన చేయాలని ప్రతి ప్రాపర్టీకి సంబంధించిన ఫొటోలు, వీడియోలు గ్రూప్‌లో పెట్టాలని, వాటికి సంబంధించిన నివేదికను ఇవ్వాలని సూచించారు. వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని, మున్సిపల్ సిబ్బంది ప్రతి ఇంటికీ వెళ్లి తాగునీటి సమస్య ఉంటే వాటిని తెలుసుకొని వాటిని పరిష్కరించడంతో పాటు నివేదికను ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. తాగునీటి సరఫరాపై తాను,అదనపు కలెక్టర్ నివాస ప్రాంతాల్లో అక్కడక్కడ పర్యటించి పరిశీలిస్తామని, అక్కడ సమస్యలు ఉన్నట్లు తెలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పెషల్ శానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా అధికారులు వార్డులో తిరిగి ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకోవాలని ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులు కాంట్రాక్టర్లతో మాట్లాడి పనులు పునఃప్రారంభం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

### అగ్రిగోల్డ్ లే అవుట్ సంస్థకి నోటీసులు..

పట్టణ శివారులో నిబంధనలకు విరుద్ధంగా లే అవుట్ వేసి ప్లాట్ల విక్రయించిన అగ్రిగోల్డ్ సంస్థకు లీగల్ నోటీలసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అగ్రి గోల్డ్ సంస్థ 7రో జుల్లో వివరణ ఇవ్వకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పట్టణ శివారు పరిధిలో ఏర్పాటు చేసిన అన్ని లే అవుట్లను పరిశీలించాలని, అలాగే గ్రామ పంచాయతీ లే అవుట్ లేదా మున్సిపల్ లే అవుట్ అయిన నిబంధనల మేరకు వెంచర్‌లో 10శాతం ల్యాండ్ రిజిస్ట్రేషన్ గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ పేరున చేయకపోతే చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కలెక్టర్ సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ గట్టుయాదవ్, కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, మున్సిపల్ ఏఈలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పుర ప్రజాప్రతినిధులు,అధి కారులతో ఆస్తిపన్నువసూ ళ్లపై సమీక్ష నిర్వహిస్తున్నకలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

## మాందాపూర్‌లో రైస్‌మిల్లు తనిఖీ

మాందాపూర్‌రై స్‌మిల్లులో ధాన్యాన్నిప రిశీలిస్తున్నఅధి కారులు

పాన్‌గల్, ఫిబ్రవరి 9 : మండలంలోని మాందాపూర్ గ్రామంలో మీనాక్షి రైస్ మిల్లును అదనపు కలెక్టర్ తిరుమల్ రావు, ఆర్డీవో పద్మావతి, డీఎస్పీ సమక్షంలో హైకోర్టు నియమించిన అడ్వకేట్ వినయ్‌కుమార్‌జైన్ శుక్రవారం తనిఖీ చేసి గోదాంలోని బస్తాలను లెక్కించారు. ప్రభుత్వం కేటాయించిన యాసంగి సీజన్‌లో ధాన్యం విషయంలో అవకతవకలు జరిగాయని, గతంలో మిల్లు యజమాని పరమేశ్వర్‌రెడ్డిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. దీంతో పోలీసులు కేసును సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా కోర్టు ఆదేశాల వరిబస్తాల లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. పూర్తి వివరాలను కోర్టులో అందజేస్తామని వినయ్‌కుమార్ జైన్ తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ ఆనంద్‌రెడ్డి,ఎస్సై వేణు, సివిల్‌సప్లై అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎంలను పరిశీలించిన అడిషనల్ సెక్రటరీ

ఈవీఎంలనుప రిశీలిస్తున్న అడిషనల్ కార్యదర్శి మల్లారెడ్డి, అధికారులు

గద్వాల, ఫిబ్రవరి 9 : రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో జరుగుతున్న ఈవీఎంల ఎఫ్ఎల్‌సీ ప్రక్రియను హైదరాబాద్ నుంచి వచ్చిన అడిషనల్ కార్యదర్శి మల్లారెడ్డి పరిశీలించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరుగుతున్న ఈవీఎంల మొదటి లెవల్ చెకింగ్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్, తాసీల్దార్ వెంకటేశ్వర్లు, నరేశ్ పాల్గొన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చూడాలి

● వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

తాగునీరు,మ హాలక్ష్మిప థకంపైన మీక్షిస్తున్నఅద నపుకలె క్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, ఫిబ్రవరి 9 : వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని మున్సిపాలిటీ, గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో మున్సిపల్ కమిషనర్లు, మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి సమస్య, మహాలక్ష్మి పథకం ఆన్‌లైన్ అప్‌లోడ్, ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాలపై వెబెక్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులను నెలలో మూడుసార్లు శుభ్రం చేయాలని, శుభ్రం చేసినప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేసి సాక్షులతో సంతకాలు చేయించాలన్నారు. తాగునీటి శుభ్రత కోసం మూడునెలలకు సరిపడా బ్లీచింగ్, లైమ్ కొనుగోలు చేసి మోతాదు ప్రకారం వాడాలని సూచించారు. ఫిబ్రవరి 15 వతేదీన ప్రత్యేక గ్రామసభ ఏర్పాటు చేసి గ్రామంలో మత్తు పదార్థాలు గుట్కా వాడకం జరగకుండా దాని దుష్పరిమాణాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. మహాలక్ష్మి దరఖాస్తులను గడువులోగా ఇంటింటికి వెళ్లి పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో డీపీవో సురేశ్, మిషన్ భగీరథ ఎస్ఈ జగన్ మోహన్‌రెడ్డి, ఈఈ మేఘారెడ్డి, డీఆర్డీవో నర్సింహులు, మున్సిపల్ కమిషనర్ విక్రమ్‌సింహారెడ్డి, ఎంపీపీలు, ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పురంధరదాసుల ఆరాధన

పురంధరదా సులవిగ్రహానికి పల్లకీసేవని ర్వహిస్తున్న భక్తులు

మల్దకల్, ఫిబ్రవరి 9 : మండలకేంద్రంలోని శేషదాసనిలయంలో శుక్రవారం పురంధరదాసుల ఆరాధనోత్సాహం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏడాది పుష్యమాసం బహుళ అమావాస్య రోజు మల్దకల్‌లోని స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలోని శేషదాస నిలయంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం గ్రామంలో పురంధరదాసుల విగ్రహంతో శేషదాస వంశస్తులు ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మల్దకల్ వేంకటేశ్వర స్వామి ఆలయం చుట్టూ గోవింద నామస్మరణ నడుమ పల్లకీ సేవ నిర్వహించారు. ఈ సేవలో గద్వాల, రాయిచూర్‌తోపాటు కర్ణాటక ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, బాబురావు, ధీరేంద్రదాస్, అరవింద రావు, రమేశాచారి, వెంకోబరావు, శ్రావణ్, నాగరాజుచారి, ముకుంద రావు, శ్రీకాంత్, చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్, పద్మారెడ్డి, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## పెండింగ్ పారితోషకాలు చెల్లించాలి

కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆశవర్కర్లు

వనపర్తి, ఫిబ్రవరి 9 : ఆశావర్కర్లకు రెండు నెలలుగా పారితోషకాలు అందడం లేదని, వెంటనే చెల్లించాలని కోరుతూ శుక్రవారం కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్‌కు సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మర్రికుంట నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు.అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసి, వారు మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న రెండునెలల పారితోషకాలతో పాటు ఆరు నెలల పీఆర్సీ ఏరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం చెల్లించిన కరుణ రిస్క్ అలవెన్స్‌లు నెలకు రూ.1000 చొప్పున 16 నెలల బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, సహాయ కార్యదర్శి రాము, ఆశ వర్కర్లు భాగ్య, ఇందిర, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## పీవీకి 'భారతరత్న' రావడంపై హర్షం

కొత్తకోట, ఫిబ్రవరి 9 : తెలంగాణ ముద్దుబిడ్డ రాజకీయ అపర చాణుక్యుడు, దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ఇవ్వడం హర్షించదగ్గ విషయమని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## పాఠశాలను పరిశీలించిన డీఈవో

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 9 : జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలను శుక్రవారం డీఈవో గోవిందరాజులు తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. తరగతుల వారీగా చదవడం, రాయడం, అవగాహన చేసుకోవడం, జరుగబోయే పదో తరగతి పరీక్షలు సన్నద్ధతపై విద్యార్థులు, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించేలా విద్యార్థులను సంసిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం తారాబాయి, పీడీ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

## వేతనాలు చెల్లించాలి

అలంపూర్, ఫిబ్రవరి 9: మెడికల్, హెల్త్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్‌కు పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని అలంపూర్ దవాఖాన ఇన్‌చార్జి ఫణీంద్రకుమార్‌కు వినతి అందజేశారు. శుక్రవారం తెలంగాణ మెడికల్ అండ్ అవుట్‌సోర్సింగ్ కాంటాక్ట్ ఎంప్లాయీస్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో అవుట్‌సోర్సింగ్ కాంటాక్ట్ శానిటేషన్ సెక్యూరిటీ పేషంట్ కేర్‌టేకర్ ఉద్యోగులకు మూడు నెలలుగా వేతనాలు అందడంలేదని పేర్కొన్నారు. అదేవిధంగా పీఎఫ్, ఈఎఫ్, ఈఎస్ఐ కూడా క్లియర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ శివకుమార్, దవాఖాన యూనియన్ ప్రెసిడెంట్ మనోజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'మహాలక్ష్మి' లబ్ధిదారుల ఇంటింటి సర్వే

ఆత్మకూరు, ఫిబ్రవరి 9: మండలంలో మహాలక్ష్మి లబ్ధిదారుల ఇంటింటి సర్వే కొనసాగుతున్నది. ఎంపీడీవో వెంకటేశ్వర్లు, తాసీల్దార్ రాజు పర్యవేక్షణలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో సిబ్బంది సర్వే నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తుల్లో సరైన విధంగా నింపని వారి జాబితా ప్రకారం జీపీ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, సీఏలు ఇంటింటికీ వెళ్లి గ్యాస్ నెంబర్ సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారు.

### 'గృహజ్యోతి' అమలుకు వివరాలివ్వాలి

గృహజ్యోతి పథకం కోసం ప్రజాపాలనలో అందించిన సమాచార ధ్రువీకరణ కార్యక్రమం జరుగుతున్న దృష్ట్యా వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని విద్యుత్ శాఖ ఏఈ నర్సింహులు కోరారు. శుక్రవారం స్థానికంగా విలేకరులతో మాట్లాడిన ఆయన ఇప్పటికే అన్ని గ్రామాల్లో సర్వే ప్రారంభించినట్లు చెప్పారు. విద్యుత్‌శాఖ అధికారులు ఇంటి వద్దకు వచ్చినప్పుడు ప్రజాపాలన దరఖాస్తు రసీదు, రేషన్, ఆధార్ నెంబర్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. సిబ్బంది వచ్చినప్పుడు అందుబాటులో లేకుంటే మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ ఏఈ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

## అంధులకు అన్నదానం

వడ్డేపల్లి, ఫిబ్రవరి 9: శాంతినగర్‌లోని సరస్వతీ విద్యానికేతన్ కరస్పాండెంట్ దంపతులు రవి, మమత శుక్రవారం జిల్లాకేంద్రంలోని అంధుల ఆశ్రమ పాఠశాలలో 80మందికి అన్నదానం చేశారు. దాతలు అంధులకు స్వయంగా భోజనం వడ్డించి వారితోపాటు కలిసి భోజనం చేశారు. భవిష్యత్‌లో కూడా సహాయం అందిస్తామని ఆశ్రమ నిర్వాహకులకు తెలిపారు.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు

● అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్

వడ్డేపల్లి, ఫిబ్రవరి 9: కొత్తగా వెంచర్లు వేస్తున్నవారు నిబంధనలు తప్పక పాటించాలని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ సూచించారు. శాంతినగర్‌లో కొత్తగా వేసిన వెంచర్‌ను శుక్రవారం పరిశీలించి సూచనలు చేశారు. నిబంధనలు పాటించకుంటే అనుమతులు ఇవ్వమని పేర్కొన్నారు. అనంతరం తాసీల్దార్ కార్యాలయానికి వచ్చి ప్రభుత్వ భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కొత్త ఓటర్ జాబితాలను అన్ని గ్రామాలకు పంపించాలని సూచించారు. భారత్‌మాల రోడ్డు పనుల్లో భాగంగా పాలాలు నష్టపోయిన రైతులకు ఎలాంటి నష్టం కలగనివ్వమని, అన్ని వివరాలను తాసీల్దార్ ద్వారా తెప్పించుకొని పరిశీలిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తాసీల్దార్ జ్యోతి, ఆర్ఐ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్నఅద నపుకలె క్టర్ అపూర్వ చౌహాన్

మాట్లాడుతున్నడి ప్యూటీడీ ఎంహెచ్‌వోశ్రీని వాసులు

## 3 నుంచి 'పల్స్ పోలియో'

● డీఎంహెచ్‌వో జయచంద్రమోహన్

వనపర్తి,ఫిబ్రవరి 9: మార్చి 3 వతేదీ నుంచి నిర్వహించనున్న పల్స్ పోలియోపై జిల్లా వైద్యాధికారులకు వర్క్ షాప్ నిర్వహించినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాసులు తెలిపారు.శుక్రవారం జిల్లా వైద్యారోగ్యశాఖ అధ్వర్యంలో జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్లకు నిర్వహించిన జిల్లా స్థాయి పల్స్‌పోలియో వర్క్ షాప్‌ను డిప్యూటీ డీఎంహెచ్‌వో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 3 వతేదీ నుంచి ఐదేండ్ల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కల మందు వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆరోజు చుక్కల మందు వేసుకొని వారికి 4,5 తేదీల్లో ఇంటింటికి వెళ్లి వేయాలన్నారు. అలాగే ఇటుక బట్టీలు, వలస కూలీల,సంచార జీవనం చేసే వారి పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయాలన్నారు. అదేవిధంగా జాతీయ నులిపురుగుల నిర్వహణ కార్యక్రమాన్ని వాయిదా వేశామని, ఈ కార్యక్రమాన్ని ఫిబ్రవరి తేది 20 నాటికి మార్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎంవో డాక్టర్ అజహర్, జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి పరిమళ, ఎంసీహెచ్ ప్రోగ్రాం అధికారి మంజుల, ఎస్‌వో నారయ్య, మాస్‌మీడియా అధికారి చంద్రయ్య, అశోక్, మధు, చంద్రయ్య, నర్సింహారావు పాల్గొన్నారు.

## ప్రతిగ్రామంలో పని కల్పించాలి

● డీఆర్డీవో ఉమాదేవి

అయిజ, ఫిబ్రవరి 9: ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ప్రతి గ్రామంలో జాబ్‌కార్డు కలిగిన 50మంది కూలీలకు పనికల్పించాలని డీఆర్డీవో ఉమాదేవి అధికారులను ఆదేశించారు. శుక్రవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సాయిప్రకాశ్‌తో కలిసి ఉపాధి హామీ పథకం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మండలంలో వ్యవసాయ పనులు తగ్గుతున్న దృష్ట్యా ఉపాధి హామీ పథకంలో కూలీలకు పని కల్పించాల్సి అవసరం ఉందని సూచించారు. జాబ్‌కార్డులు కలిగిన కూలీలకు ప్రాధాన్యతా క్రమంలో పనులు కల్పించి ఉపాధి చూపాలన్నారు. ఆయా గ్రామాల్లో గుర్తించిన పనులను పంచాయతీలో ప్రత్యేకాధికారులు, కార్యదర్శుల ఆమోదం తీసుకుని చేపట్టాలన్నారు. నీటికుంటలు, సాగునీటి కాల్వలు, చెరువుల్లో పూడికతీత పనులకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. ప్రజలు బతుకుదెరువు కోసం వలసలు పోకుండా ఉపాధి హామీ పథకంలో పని కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో ఏపీవో శరత్‌కుమార్, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## రెండో రోజూ కొనసాగిన తనిఖీలు

● 624 ట్రాక్టర్ల ఇసుక డంప్ సీజ్

పెబ్బేరు, ఫిబ్రవరి 9 : పెబ్బేరు మండలంలో అక్రమ ఇసుక డంపుల తనిఖీలు రెండో రోజూ కొనసాగాయి. శుక్రవారం మైనింగ్ శాఖ ఏడీ శ్రీనివాసులు, తాసీల్దార్ లక్ష్మి తమ సిబ్బందితో కలిసి రాంపురంలో నిల్వ ఉంచిన 624 ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను సీజ్ చేశారు. గురువారం రాంపురం, రామమ్మపేట శివార్లలోని ఊక చెట్టు వాగులో 3200 ట్రాక్టర్ల ఇసుక డంప్‌ను స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఏడీ శ్రీనివాసులు మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు విస్తృతంగా తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు. ఆయన సూచన మేరకు తదుపరి చర్యలు తీసుకోబోతున్నట్లు వివరించారు.

## టీజీసెట్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

వనపర్తి టౌన్, ఫిబ్రవరి 9 : తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ తిరుపతిరావు ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో టీజీసెట్ ప్రవేశ పరీక్ష ఏర్పాట్లపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం నిర్వహించే టీజీసెట్ ప్రవేశ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, ప్రశ్నాపత్రాలన్నీ పరీక్షా కేంద్రాలకు పోలీస్ ఎస్కార్ట్ సాయంతో తీసుకెళ్లాలని ఆదేశించారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా బస్సుల వేళల్లో మార్పులు చేయాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం, తాగునీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల్లో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. జిల్లావ్యాప్తంగా 3,777మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని ఆయన చెప్పారు. సమావేశంలో ఆయా శాఖల అధికారులు ఉన్నారు.

## కోరంలేక వాయిదా పడిన బడ్జెట్ సమావేశం

వడ్డేపల్లి, ఫిబ్రవరి 9: మున్సిపాలిటీ సాధారణ బడ్జెట్ సమావేశాన్ని శుక్రవారం ఉదయం 11గంటలకు నిర్వహించాల్సి ఉండగా.. వైస్ చైర్మన్ సుజాతతోపాటు ఎనిమిది మంది కౌన్సిలర్లు హాజరుకాలేదు. అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ సమావేశానికి హాజరైనప్పటికీ కోరం లేనందున సమావేశం జరుగలేదని చైర్‌పర్సన్ కరుణమ్మ, కమిషనర్ లక్ష్మారెడ్డి తెలిపారు. మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్లు తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా చైర్‌పర్సన్ పనిచేస్తున్నారని, వార్డుల్లో చేపట్టిన పనులకు బిల్లులు ఇవ్వకుండా నిధులను దుర్వినియోగం చేస్తున్నారని కౌన్సిలర్లు ఆరోపించారు.

## జోగుళాంబ వార్షిక బ్రహ్మోత్సవాలకు రావాలని గవర్నర్‌కు ఆహ్వానం

గవర్నర్‌కుజ్ఞాపికనుఅం దజేస్తున్నదే వస్థానం బృందం

అలంపూర్, ఫిబ్రవరి 9: జోగుళాంబ అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్యరాజన్‌ను దేవస్థానం ఆధ్వర్యంలో ఆహ్వానించారు. ఈ మేరకు వారు శుక్రవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. శేషవస్త్రాలతో సత్కరించి, బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక, జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వర జ్ఞాపికలు, ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిన్నకృష్ణయ్యనాయుడు, ఈవో పురేందర్‌కుమార్, ముఖ్య అర్చకుడు ఆనంద్‌శర్మ, జోగుళాంబ సేవా సమితి అధ్యక్షుడు శ్రీనివాసులు పాల్గొన్నారు.

## రేపు గురుకుల ప్రవేశ పరీక్ష

ఇటిక్యాల, ఫిబ్రవరి 9: గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి ఆదివారం పరీక్ష నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ తిరుపతయ్య తెలిపారు. పరీక్ష ఉదయం 11 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు పరీక్షా సమయానికి గంటముందుగానే చేరుకోవాలన్నారు. విద్యార్థుల హాల్‌టికెట్‌లో ఏవైనా తప్పులు ఉంటే దానికి సంబంధించి ఒరిజినల్, అలాగే జిరాక్స్ కాపీలు వెంట తెచ్చుకోవాలన్నారు.

## ముమ్మరంగా పారిశుధ్య పనులు

గోపాల్‌పేట, ఫిబ్రవరి 9 : ప్రత్యేక పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా గోపాల్‌పేట, రేవల్లి మండలాల్లోని ఆయా గ్రామాల్లో శుక్రవారం పారిశుధ్య పనులు చేపట్టారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో పారిశుధ్య కార్మికులు చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రం చేశారు. దీంతో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పంచాయతీ సిబ్బంది ,అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఊరూరా పారిశుధ్య వారోత్సవాలు

అయిజ, ఫిబ్రవరి 9: మండలంలో ఊరూరా పారిశుధ్య పనులు చేపడుతున్నారు. పారిశుధ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పలు గ్రామాల్లో వీధులను ఊడ్చి చెత్తను డంపింగ్ యార్డులకు తరలించారు. తాగునీటి పైప్‌లైన్ల లీకేజీలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేకాధికారులు కార్యదర్శులకు సూచించారు. వేసవికాలం దృష్ట్యా పల్లెల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పించాలన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారులు, కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సజావుగా ఇంటర్ ప్రాక్టికల్స్

అయిజ, ఫిబ్రవరి 9: ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ప్రాక్టికల్స్ సజావుగా సాగుతున్నాయి. శుక్రవారం పట్టణంలోని హరిహర జూనియర్ కళాశాలలో సీఎస్ శివశంకర్, డీవో కలీములా పర్యవేక్షణలో విద్యార్థులకు ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ నిర్వహించారు. 84మంది విద్యార్థులకు గానూ 82మంది హాజరుకాగా, ఇద్దరు గైర్హాజరైనట్లు సీఎస్, డీవోలు తెలిపారు.

## హాస్టల్‌లో విద్యార్థి ఆత్మహత్యాయత్నం

ఆత్మహత్యకు యత్నించిన విద్యార్థి దామోదర్

ఖిల్లాఘణపురం, ఫిబ్రవరి 9 : పదో తరగతి చదువుతున్న విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన వనపర్తి జిల్లాలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా.. వనపర్తి మండలం చిట్యాలకు చెందిన ఎన్.దామోదర్ ఖిల్లాఘణపురం ఎస్టీ హాస్టల్‌లో ఉంటూ పదో తరగతి చదువుతున్నాడు. గురువారం ఉదయం తరగతులు ప్రారంభమైన కొద్ది సేపటికే నోట్ బుక్ తీసుకోవడానికి హాస్టల్ గదికి వెళ్లాడు. అక్కడ అనారోగ్యంతో ఉన్న మరో విద్యార్థి ఇతడికి ఏదో పని చెప్పి కిందికి పంపాడు. అంతలోనే వాచ్‌మెన్ రూం వద్ద ఉన్న వైరును తీసుకొచ్చి హాస్టల్ గదిలో ఉన్న ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. అయితే విద్యార్థి బరువు ఆపలేక వైరు తెగడంతో కిందపడిపోయాడు. శబ్దం రావడంతో సమీప గదిలో 7వ తరగతి విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయురాలు రాధిక, విద్యార్థులు వచ్చి చూసి కేకలు వేశారు. వెంటనే విద్యార్థిని ప్రభుత్వ దవాఖానకు తరలించగా.. చికిత్స పొందుతున్నాడు. డీటీడీవో శ్రీనివాసులుకు సమాచారం చెప్పడంతో ఆయన ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థిని పరామర్శించి కుటుంబ సభ్యులకు వివరాలు తెలిపారు. అయితే పాఠశాలలో అంతర్గత పోరు ఉన్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# భక్తులతోకిట కిటలాడినఆ లయాలు

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, ఫిబ్రవరి 9 : వనపర్తి, జోగుళాంబ గద్వాల జిల్లాల పరిధిలోని ఆయా ప్రధాన ఆలయాలు శుక్రవారం భక్తులతో కిక్కిరిసిపోయాయి. అమావాస్యను పురస్కరించుకొని ఆలయాలకు భక్తులు అధికసంఖ్యలో వచ్చి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజల